క్లుప్తంగా

ఎంపిక చేసిన పీహెచ్‌సీల్లో ఉచిత స్కానింగ్


మాట్లాడుతున్న జిల్లా పీసీపీఎన్‌డీటీ చట్టం నోడల్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ

రాయచోటి అర్బన్ : జిల్లాలో ఎంపిక చేసిన పీహెచ్‌సీలలో ఇకనుంచి ఉచిత స్కానింగ్ సౌకర్యంను అందుబాటులోకి తీసుకురానున్నట్లు అన్నమయ్య జిల్లా పీసీపీఎన్‌డీటీ (గర్భస్థ పిండ లింగనిర్ధారణ చట్టం) నోడల్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. బుధవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో జిల్లాలో ఎంపిక చేసిన మొలకల చెరువు, కురబలకోట, పెద్దమండెం, పీటీఎం, నందలూరు, చిట్వేలు, రామాపురం, గాలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎంపికచేసిన పై పీహెచ్‌సీలలో గర్భిణులకు ఉచిత స్కాన్ సౌకర్యం కల్పించామన్నారు. ఆయా పీహెచ్‌సీల వైద్యులకు పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రోటోకాల్ ప్రమాణాల గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ చట్టం పరిధిలో ఆయా పీహెచ్‌సీలను రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిన ఆవశ్యకతను గురించి తెలియజేశారు. సమావేశంలో జిల్లాస్థాయి పీఎన్‌పీడీటీ చట్టం అమలు సభ్యులు వెంకటశివ, జీనత్‌బేగం, డిప్యూటీ డెమో దేవశిరోమణి, ఆయా పీహెచ్‌సీల వైద్యులు పాల్గొన్నారు.

సీఎం జగన్ సభను విజయవంతం చేయండి


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఆకేపాటి అమరనాథరెడ్డి

నందలూరు(రాజంపేట) : నేడు రాజంపేటలో (ఈనెల 9వ తేదీ గురువారం) జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం నందలూరులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గడికోట వెంకటసుబ్బారెడ్డి, సోమిశెట్టి ప్రభాకర్, ఇబ్బు, గుండు మల్లికార్జున రెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఆనాల మధు యాదవ్, హరిబాబు, పెనుబాల నాగసుబ్బయ్య, కాకి చంద్ర, పల్లె నాగమోహన్, రఫీ, జాఫర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో 'ఎన్‌ఎస్‌ఎస్' సేవలు అందించాలి

వైవీయూ : జిల్లాలో ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల పరిధిలో సేవలు అందించేందుకు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ముందుకు రావాలని కమలాపురం స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్ కోరారు. వైవీయూ జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో వలంటీర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలలో భాగస్వామ్యులై ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహాయపడాలన్నారు. ఎన్నికల్లో స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు 150 మంది వలంటీర్లు ముందుకు వచ్చారన్నారు. సీఐ కె. నాగరాజు మాట్లాడుతూ వలంటీర్లకు సౌకర్యాలు, రవాణా చార్జీలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకటరామిరెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ యూనిట్-9 డాక్టర్ కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు నషాన్ ఉత్సవం

కడప కల్చరల్ : కడప నగరం రహమతుల్లావీధిలో వెలిసిన చారిత్రాత్మకమైన చాంద్ ఫిరా గుంబద్ దర్గా నషాన్ ఉత్సవాన్ని గురువారం రాత్రి నిర్వహించనున్నామని దర్గా ముతవల్లి అమీరున్నిసా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దర్గా ఆవరణంలో జెండా నషాన్ ఉత్సవాలు నిర్వహించి, ఫాతెహా చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తాదులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఘనంగా రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడి జయంతి

కడప కల్చరల్ : ఇండియన్ రెడ్‌క్రాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కడప నగరంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపకులు హెన్రీ డోనెంట్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆయన చిత్రపటానికి కార్యాలయంలో సంస్థ స్పెషల్ ఆఫీసర్ శివశంకర్‌రెడ్డి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. అనంతరం బాటసారులు, నగర వాసుల కోసం నగరంలోని సంధ్య సర్కిల్ వద్ద మజ్జిగ, మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథిగా మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామ చంద్రారెడ్డి హాజరై ప్రారంభించారు. సంస్థ కార్యాలయంలో సేకరించిన రక్తాన్ని రిమ్స్‌లోని తలసీమియా బాధితులకు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ స్పెషల్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి 70వ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్వి, సొసైటీ సిబ్బంది, వలంటీర్లు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ వాగ్ధానాలను నమ్మి మోసపోవద్దు

- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను సీఎం చేసుకుందాం
- హామీల అమలు వైఎస్సార్‌సీపీకే సాధ్యం
- రైల్వేకోడూరు, చిట్వేలి మండలాల్లో కొరముట్ల ఇంటింటి ప్రచారం


రైల్వేకోడూరు: ప్రచారంలో ఎమ్మెల్యే కొరముట్ల, కొల్లం గంగిరెడ్డి, నాయకులు

రైల్వేకోడూరు : పేదలకు సంక్షేమ పథకాలు నిరంతరం అందాలంటే మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామని రైల్వేకోడూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని మాధవరంపోడులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ప్రభుత్వవిప్ కొరముట్లకు బ్రహ్మరథం పట్టారు. బాణసంచాలు పేల్చి, హారతులు పడుతూ.. పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి కరపత్రాలు అందజేశారు. అమూల్యమైన రెండు ఓట్లను అసెంబ్లీ అభ్యర్థి తనకు, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో సువర్ణ పాలన సాగుతోందన్నారు. జగనన్న మాటిస్తే ఎన్ని అడ్డంకులు ఎదురైనా నెరవేర్చి తీరుతారన్నారు. టీడీపీ నాయకుల మోసపూరిత వాగ్ధానాలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. అమలు చేయలేని పథకాలతో టీడీపీ మేనిఫెస్టో విడుదల చేసి ప్రజల్ని మభ్యపెట్టేందుకు వస్తోందని జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చి ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న తలంపుతో విన్నూతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు. ప్రచారంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, సురేంద్రరెడ్డి, మహేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలి మండల కేంద్రంలో..

చిట్వేలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలు చేయబడిన నవరత్నాలు పేద ప్రజలకు వరంలాంటివని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం చిట్వేలి మెయిన్ రోడ్డు, మార్గోపల్లి, లక్ష్మీపురం, చాపరోపల్లి, గుడ్లవారిపల్లిలలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి కొరముట్ల ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి ద్వారా ఇంటింటికి చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ వైఎస్ జగన్ రెండోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలను అభ్యర్థించారు. ఈవీఎంలలో ఎంపీ, ఎమ్మెల్యేల సీరియల్ నెంబర్లను, ఓటువేసే విధానాలను ప్రజలకు వివరించారు. పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో నవరత్నాలు పథకాలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి కావాలన్నా, పేదలు అభివృద్ధి చెందాలన్నా మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎల్‌వీ మోహన్ రెడ్డి, పాటూరు శ్రీనివాసులురెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, యూఎస్‌ఏ వైఎస్సార్ సీపీ కన్వీనర్ రత్నాకర్, కిరణ్‌కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్లు మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, భాస్కర్ రెడ్డి, సర్పంచ్ ఆనాల సుబ్రమణ్యం రెడ్డి, శివారెడ్డి, చొప్పా రమణారెడ్డి, గుండయ్య, శ్రీను, గులాంబాషా, ఎంపీపీ చంద్ర, మాజీ సర్పంచ్ లక్ష్మీకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.


చిట్వేలి: మార్గోపల్లిలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల


చిట్వేలి: ప్రచారం చేస్తున్న శ్రీనివాసులు రెడ్డి, నాయకులు

'కూచిపూడి'లో ఉచిత శిక్షణ

కడప కల్చరల్ : ఆర్యవైశ్యుల బాలబాలికలకు కూచిపూడి నృత్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్య వైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) మహిళా విభాగం అధ్యక్షురాలు చప్పరపు నాగ పుష్పాంజలి ఒక ప్రకటనలో తెలిపారు. కడప అంబేడ్కర్ భవన్ ఎదురుగా ఉన్న శిక్షణాలయంలో 5 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సుగల వారికి శిక్షణ ఇస్తామన్నారు. ఈనెల 10 నుంచి జూన్ 15వ తేది వరకు కొనసాగే శిక్షణకు ఆసక్తిగల వారు ఈనెల 9వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 79812 70971 సంప్రదించాలన్నారు.

వ్యాధి నిరోధక టీకాలను వేయాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : పోలియోతోపాటు ఇతర మహమ్మారి దరిచేరకుండా ఉండేందుకుగాను వ్యాధి నిరోధక టీకాలను తప్పక వేయాలని నాగ రాజుపేట అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నలత సూచించారు. బుధవారం కడప నగరం రాజారెడ్డివీధిలో శిక్షణా వైద్యులకు హెల్త్ ఎడ్యుకేటర్ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం మాతా శిశు సంరక్షణ కార్డును గురించి శిక్షణా వైద్యులకు వివరించారు. కార్యక్రమంలో శిక్షణా వైద్యులు సాయి లహరి, దీపిక, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

'ఆశా'లకు ఎన్నికల అలవెన్స్ ఇవ్వాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ఎన్నికల సమయంలో బూత్‌ల వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించనున్న ఆశా కార్యకర్తలకు ఎన్నికల అలవెన్స్ ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మరియమ్మ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల విధులలో భాగంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించే ఆశాలకు ప్రభుత్వం ఎన్నికల అలవెన్స్ కచ్చితంగా ఇవ్వాలంటూ వారు డిమాండ్ చేశారు.

వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకొద్దాం


నాగిరెడ్డిపల్లి వద్ద కొండూరు అజయ్ రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి తీసుకొద్దామని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి అన్నారు. బుధవారం పెనగలూరు పంచాయతీలోని పెనగలూరు, వినాయకనగర్, నాగిరెడ్డిపల్లె, బీసీ కాలనీలలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బీఎల్ నరసింహారెడ్డి, దేపూరి చిన్నవెంగల్‌రెడ్డి, ధనుంజయ రెడ్డి, శివకుమార్‌రెడ్డి, రంగారెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కులమతాలకు, పార్టీలకతీతంగా అందించారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అంది ఉంటేనే ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న అభిమానం చూస్తుంటే భారీ మెజార్టీ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రతి ఇంటికీ తిరిగి సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. పేదరికం లేకుండా చేయడమే జగనన్న ఉద్దేశమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సాతుపల్లి సుబ్బారెడ్డి, కోడూరు మురళీ, జెడ్పీటీసీ సుబ్బరాయుడు, ప్రతాప్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కేతా చక్రపాణి, శ్రీనివాసులురెడ్డి, కందల జయరామయ్య, నరసింహులు, వేటూరు సురేష్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, నరసారెడ్డి, మురళీరెడ్డి, సుబ్బానాయుడు, వెంకటరెడ్డిల తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు


రాజంపేట రూరల్: పార్టీలో చేరిన టీడీపీ నాయకులతో ఆకేపాటి మురళీరెడ్డి


వీరబల్లె(రాయచోటి టౌన్): వైఎస్సార్‌సీపీలో చేరిన మట్లి గ్రామ టీడీపీ నాయకులు

రాజంపేట రూరల్ : ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న టీడీపీ వారు మండలంలో అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. అందులో భాగంగా మండల పరిధిలో టీడీపీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకునేలా చేయటంలో ఒక వైపు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ రెడ్డి, మరో వైపు ఆయన సోదరులు ఆకేపాటి అనిల్ కుమార్‌రెడ్డి, ఆకేపాటి మురళీరెడ్డిలు పావులు కదుపుతూ సఫలీకృతం అవుతున్నారు. పోలీ పంచాయతీలోని టీడీపీకి చెందిన 30 కుటుంబాలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పోలీ మురళీరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ తంబెల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళీ రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్, హత్యరాల దేవస్థానం బోర్డు మాజీ చైర్మన్ కిచ్చిగారి రామచంద్రనాయుడు, కొట్టం రమణ, కె.జయరాం, కొండగారి రమణ, కె.రెడ్డెయ్య, ఊటుకూరు కృష్ణయ్య, చింతమాను సుబ్బరాయుడు, రమణ, చలపతి, నరేష్, నరసింహ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రంగాల కమాలకర్‌రావు, జి.సుబ్రమణ్యంరెడ్డి, పోలీ వేణుగోపాల్‌రెడ్డి, మహేష్‌రాజు, ప్రసాద్, విష్ణు వర్ధన్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గాలివీటి సోదరుల ఆధ్వర్యంలో..

వీరబల్లె (రాయచోటి టౌన్) : మట్లి గ్రామంలో బుధవారం సుమారు 40 కుటుంబాలకు పైగా టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిని గాలివీటి సోదరులు ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, రాజంపేట నియోజకవర్గ నాయకులు గాలివీటి మదన్‌రెడ్డిలు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే వారు ఎక్కడున్నా జగన్‌మోహన్‌రెడ్డి వారికి ప్రాధాన్యం ఇస్తారనడానికి జేసీబీ డ్రైవర్‌కు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడమే నిదర్శనమన్నారు. పార్టీలో చేరిన వారిలో బీసీ సెల్ రాజంపేట ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. నాగార్జున, టీడీపీ మహిళా మండల అధ్యక్షురాలు చదివే కాంతమ్మ, చదివే చలమయ్య, ఎంటీ వెంకటరమణ, ఎంటీ చౌడమ్మ, ఎం.కె.రాజేంద్ర ప్రసాద్, తులశమ్మ, ఎం.జె.రామకృష్ణ, గుండ్లపల్లె శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ ఇన్‌చార్జి దేరంగుల జయచంద్ర, కోటకుండ లక్ష్మయ్య, దేరంగుల తిరుపతి, పసుపులేటి వెంకటేష్, డానిల్ రాజు, బత్తల రాజ, బత్తల హరినాథ, బత్తల ఎర్రయ్య, మాలే రాజ, మాలేసుబ్బయ్యలతో పాటు వారి కుటుంబ సభ్యులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మోడెం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి


నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆకేపాటి అమరనాథరెడ్డి

నందలూరు(రాజంపేట) : గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాయని రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చాపలవారిపల్లి, చుక్కాయిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ వంటి భవనాలు నిర్మించి ఇంటి వద్దకే పాలన అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని వారు కొనియాడారు. గ్రామాలలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో చాపలవారిపల్లి, చుక్కాయిపల్లి నాయకులు, జెడ్పీటీసీ గడికోట వెంకటసుబ్బారెడ్డి, సిద్దవరం గోపిరెడ్డి, నల్లతిమ్మయ్యగారిపల్లి సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అమావాస్య పల్లకీ సేవ


భద్రకాళి సమేతుడిని పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళీ స మేత శ్రీ వీరభద్రస్వామికి అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పల్లకీ సేవ చేశారు. బుధవారం రాత్రి అమావాస్య సందర్భంగా మూల విరాట్‌లకు అభిషేకాలు, పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను పల్లకీలో ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు.

కూటమి పార్టీలకు ఓటేస్తే పథకాలు కట్


అనంతంపల్లిలో కొల్లం గంగిరెడ్డి, నాయకులను గజమాలతో స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

- గ్రామాల్లో నాయకులతో కలసి విస్తృత ప్రచారం చేసిన కొల్లం గంగిరెడ్డి

పుల్లంపేట : జగనన్నను మళ్లీ గెలిపిస్తే ప్రభుత్వ పథకాలన్నీ ఇంటివద్దనే అందుతున్నాయని రైల్వేకోడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం అనంతంపల్లిలో ఎన్.హరినాథ్ రెడ్డి, అనంతయ్యగారిపల్లి కుమార్ రెడ్డి, చుక్కారెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. ప్రస్తుతం వృద్ధులు పింఛన్ల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని, చంద్రబాబు చేసిన అరాచకాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని వారు ప్రజలకు చెప్పారు. జగనన్న మరలా అధికారంలోకి వస్తే కుల మతాలు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ప్రజలు గమనించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ముద్దా రామసుబ్బారెడ్డి, కొల్లం వికాస్‌రెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, తురకా శ్రీనివాసులు రెడ్డి, కుమార్ రెడ్డి, రామనాథం, ఎం.వెంకటరెడ్డి, ముకరం, మడగలం శ్రీను, నలినీకుమార్ రెడ్డి, దొండ్లోపల్లి మణి, సురేష్, దుగ్గి గంగాధర్, ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, ఆలం చెంగయ్య, ఎం.శంకర్ రెడ్డి, రిజ్వాన్, సిద్దా రాజారెడ్డి, సిద్దా కార్తిక్ రెడ్డి, రెడ్డయ్యరెడ్డి, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, రామసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదలందరికీ న్యాయం

సిద్దవటం : పేదలందరికీ న్యాయం జరిగిందంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనేనని, ఆయన్ను మరో సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు ఉపాసి వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. సిద్దవటం మండలంలోని మూలపల్లె గ్రామ పంచాయతీలో బుధవారం రాత్రి వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడప గడపకు వెళ్లి నమూనా బ్యాలెట్ కరపత్రాలను అందిస్తూ రాజంపేట వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు చేస్తున్న అసత్య వాగ్ధానాలను ప్రజలు విశ్వసించవద్దని చెప్పారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయుడు రాజగోపాల్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


బ్యాలెట్ నమూనాను చూపించి ఓటు ఎలా వేయాలో సూచిస్తున్న సర్పంచ్ ఓబయ్య, కార్యకర్తలు


మూలపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఉపాసి వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

మండలంలోని మాధవరం - 1, 2, 3 వార్డుల గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డికి, ఎం.పి. అభ్యర్థి పి. వి. మిథున్‌రెడ్డిల ఫ్యాన్‌గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానిక సర్పంచ్ చేపూరి ఓబయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి నమూనా బ్యాలెట్ పత్రాలను చూపిస్తూ ఓట్లు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. పేదప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలంటే జగనన్నే గెలవాలని తెలియజేశారు. కూటమి పార్టీ అసత్య వాగ్ధానాలను నమ్మితే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని జాగృతిని చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు పుత్తా శ్రీనివాసులు, చేపూరి నరసింహారావు, శ్రీరాములు, మాడా సుబ్బారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లలో చైతన్యం కోసం ముగ్గుల పోటీలు

కడప కార్పొరేషన్ : ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కడప రాజీవ్ పార్క్ వద్ద ప్రత్యేక రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈనెల 13వ తేదీ జరగబోయే ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేలా ముగ్గుల పోటీలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో యువతులు, మహిళలు పాల్గొని ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ముగ్గులు వేశారు. వారిని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.


ముగ్గులను పరిశీలిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

క్లుప్తంగా

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న జడ్జి గురు అరవింద్

వాల్మీకిపురం : జూన్ 29న స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వాల్మీకిపురం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గురు అరవింద్ తెలిపారు. బుధవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు, పోలీసులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఆనంద్‌కుమార్, సెక్రటరీ రమణ, ఏజీపీ అశోక్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పత్తేగడలో ప్రచారం

కలికిరి : మండలంలోని పత్తేగడ గ్రామంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, చింతల శివానందరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారం జరుగుతుందని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి కొర్లకుంట, ఎల్లంపల్లి, బోయపల్లి, టి.మాదిగపల్లి, చింతలవారిపల్లి, గాజులవారిపల్లి గ్రామాల్లో ప్రచారం జరుగుతుందని, మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హుండీ లెక్కింపు.. రూ.1.33 లక్షల ఆదాయం

కేవీపల్లె : మండలంలోని గర్నిమిట్ట యల్లమ్మ ఆలయానికి హుండీ లెక్కింపు ద్వారా రూ.1.33 లక్షల ఆదాయం వచ్చినట్లు మదనపల్లె డివిజన్ ఎండోమెంట్ తనిఖీ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం గర్నిమిట్ట యల్లమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు చేపట్టారు. సర్పంచ్ రమణమ్మ, ఉప సర్పంచ్ వేణుగోపాల్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటరమణారెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

అమావాస్య పల్లకీ సేవ



శ్రీ భద్రకాళీ సమేతుడిని పల్లకీలో ఊరేగిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు, భక్తులు

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామికి అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పల్లకీ సేవ చేశారు. బుధవారం రాత్రి అమావాస్య సందర్భంగా మూల విరాట్‌లకు అభిషేకాలు, పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను పల్లకీలో ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. ఈ పూజలు ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డీవీ రమణారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు.

జాబితా సిద్ధం చేయండి

కలకడ : మండల వ్యాప్తంగా ఉన్న అడల్ట్‌కు బీసీజీ వ్యాక్సిన్ వేయడానికి జాబితాను సిద్ధం చేయాలని ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్యకార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌సీహెచ్‌లో నమోదు చేయాల్సిన గర్భిణుల శాతం తక్కువగా ఉందన్నారు. 16వ తేదీన అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ వేయడం ప్రారంభమౌతుందని ఆలోపు జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. సర్వే ప్రకారం వెయ్యి మందిలో ఇద్దరికి టీబీ ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. టీబీ నివారణకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తుందని వెంటనే వారిని గుర్తించి ఉచిత మందులు అందజేయాల్సిన బాధ్యత ఆరోగ్యశాఖ సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ జయరామయ్య, సూపర్‌వైజర్లు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

గాలివీడు : 2024–2025 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహిద్దీన్‌బాషా పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అధ్యాపక బృందం విద్యార్థులతో కలిసి ఆయన కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో పలు ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలల నిర్వహణకు అనుమతులు మంజూరు చేయగా అందులో గాలివీడు మండలం కూడా ఉండటం విశేషం. అందులో భాగంగా కో ఎడ్యుకేషన్ ద్వారా ఎంపీసీ, బైపీసీ, సీఈసీ విభాగాల్లో ఒక్కో గ్రూపునకు గాను 40 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

పోలీసుల అపసోపాలు

కలికిరి : ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనలో భాగంగా బందోబస్తుకు విచ్చేసిన పోలీసులకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో తిండి, తాగునీరు, రాకపోకలకు అపసోపాలు పడ్డారు. బందోబస్తు విధులలో ఉన్న పోలీసు సిబ్బందికి బుధవారం మధ్యాహ్నం సకాలంలో భోజన సదుపాయం అందక పోవడంతో పోలీసు ఉన్నతాధికారులు కాన్ఫరెన్స్ సెట్‌లో సిబ్బందికి భోజనాలు అందివ్వాలని అనౌన్స్ చేశారు.

అభివృద్ధి పథంలో కలకడ

కలకడ: పీలేరు నియోజకవర్గంలోని కలకడ మండలం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామీణ రూపురేఖలు మారాయి. సచివాలయాలు నిర్మించి నవరత్నాలలోని ప్రతిపథకం అర్హులకు అందించడానికి వలంటీర్ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతోందని గ్రామీణ ప్రజలు అంటున్నారు.

గ్రామ స్వరాజ్యానికి నాంది గ్రామ సచివాలయాలు..

మండలంలోని 16 పంచాయతీలకుగాను మొత్తం 12 గ్రామ సచివాలయాలను మంజూరు చేశారు. వాటిలో రూ.4 కోట్లతో 10 గ్రామ సచివాలయాల నిర్మాణాలను పూర్తిచేసి ప్రారంభించారు.

రైతుకు అండగా రైతు భరోసా కేంద్రాలు..

అన్నదాతలకు కొండంత అండగా ఉండటానికి రైతులకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిద్వారా రైతులకు కావాల్సినవన్నీ ఏర్పాటు చేశారు. మండలంలో 10 రైతుభరోసా కేంద్రాలను నిర్మించారు. ఒక్కొక్క రైతు భరోసాకు రూ.21.80 లక్షలు చొప్పున రూ.2.18 కోట్లు నిధులు మంజూరు చేశారు. అలాగే మండలంలోని 11,119 మంది రైతులకు ఆన్‌లైన్ పద్ధతిలో పంటల నమోదు చేశారు.



నాడు-నేడు ద్వారా అభివృద్ధి చెందిన కలకడ ఆదర్శపాఠశాల

విలేజ్ క్లినిక్‌లతో ఆరోగ్యమే మహాభాగ్యం..

గతంలో కలకడ, ఎర్రకోటపల్లె పీహెచ్‌సీలలో మాత్రమే వైద్యసేవలు అందించేవారు. నేడు సచివాలయం పరిధిలో ఐదు హెల్త్ క్లినిక్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఒక్కో హెల్త్‌క్లినిక్‌ను రూ.17.25 లక్షలతో నిర్మించారు.

జగనన్న కాలనీలతో నెరవేరిన సొంతింటికళ..

మండలంలో అర్హులైన 1057 మంది మహిళలకు ఇళ్ల మంజూరు చేశారు. మొత్తం లబ్ధిదారుల ఖాతాల్లో రూ.114,17,3206 జమచేసినట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు. దీంతో అనేక మంది సొంతింటికళ నెరవేరినట్లు అయింది.

పాలశీతల కేంద్రాలు: ప్రభుత్వం పాలశీతల కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రైవేటు కంపెనీలు పాలధరలు పెంచాయి. మండలంలోని రెండు సచివాలయాల పరిధిలో ఒక్కో కేంద్రాన్ని రూ.17.5 లక్షలతో పూర్తి చేయనున్నారు. లీటరుకు రూ.4 అదనంగా పొందేందుకు పాడిరైతులు సిద్ధమయ్యారు.

వైఎస్సార్ క్రాంతి పథకంతో మహిళల ఆర్థిక అభివృద్ధి..

మండలంలో 28 వీఓలలో నమోదు చేసుకున్న 801 స్వయం సేవాసంఘం సభ్యులు 8,231 మందికి వైఎస్ఆర్ ఆసరా కింద 689 సంఘాలకు రూ.24,81,67,012, వైఎస్సార్ సున్నావడ్డీ కింద రూ.6,20,60,970, జగనన్న తోడు కింద 613 మందికి రూ.61,30,000, మంజూరు చేశారు. మరింత అభివృద్ధికి బ్యాంక్ లింకేజి ద్వారా రూ.30,53,57,000, స్త్రీ నిధికింద 738 మందికి రూ.3,68,20,000, ఉన్నతి పథకం ద్వారా 131 మందికి రూ.6,77,71,434 మంజూరు చేశారు.

నాడు–నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి..

మండలంలో 53 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 48 పాఠశాలలను 3ఫేస్‌లలో కలిపి పాఠశాల అభివృద్ధికి రూ.3.45 కోట్లు విడుదల చేసి నిర్మాణం పూర్తి చేశారు. ప్రతిపాఠశాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



కోన పంచాయతీలో సచివాలయం



కలకడలోని జగనన్న ఇల్లు



గుడిబండ పంచాయతీలోని హెల్త్‌క్లినిక్ సెంటర్



నడిమిచెర్ల పంచాయతీలోని రైతుభరోసా కేంద్రం

ఎన్ని కూటములొచ్చినా మళ్లీ జగనే సీఎం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

– ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జత కట్టినా.. ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు కూటమి కట్టారన్నారు. 2014లో 600కి పైగా హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసం చేసిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. అందుకే చంద్రబాబును 2019 ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి, వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టారన్నారు. ఇచ్చిన హామీలన్నీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసి చూపారన్నారు. నవరత్నాల పథకాలతో పేదల జీవితాలు బాగుపడ్డాయన్నారు. కులమతాలు, రాజకీయాలు, వర్గాలు, పార్టీలు చూడకుండా అర్హతే ప్రమాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు. అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ స్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తులనే ఎన్నుకోవాలన్నారు. తద్వారా సమస్యలను వారికి దృష్టికి తీసుకెళ్లందుకు వీలుంటుందన్నారు. తెలంగాణలో ఉండే వారికి సమస్యలు చెప్పినా పరిష్కారం కావన్నారు. గత 58 నెలల్లో రైతు భరోసా, డ్వాక్రా రుణమాఫీ, సున్నా వడ్డీ, అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంటు, చేయూత, నేతన్న నేస్తం, జగనన్న చేదోడు, పింఛన్‌లు వంటి నవరత్నాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి ప్రతి పథకాన్ని వలంటీర్ల ద్వారా ఇంటికే నేరుగా అందించారన్నారు. ఇంటింటికి సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మిథున్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో చింతల ఆనందరెడ్డి, నీళ్ల భాస్కర్, కేశవరెడ్డి, శ్రీధర్‌రాయల్, అబ్దుల్ కలీమ్, ఇబ్రహీం, మహబూబ్‌బాషా, సాగుబడి ఆనందరెడ్డి, సైఫుల్లా, చికెన్‌మస్తాన్, రాయుడు, ఆనంద, శివారెడ్డి, సాధిక్, షాహెద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదల బతుకుల్లో మార్పు



గుట్టపాళెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చింతల శివానందరెడ్డి

కలికిరి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదల బతుకుల్లో మార్పు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సోదరుడు చింతల శివానందరెడ్డి అన్నారు. మండలంలోని గుట్టపాళెం గ్రామ పరిధిలోని అసిపిరెడ్డిగారిపల్లి, యాదలవాండ్లపల్లి, నల్లగుట్ట దళితవాడ, వాడావాండ్లపల్లి, కుమ్మరపల్లి, ఎల్లంపల్లి, గుట్టపాళెం కస్పా ప్రాంతాల్లో ఆయన బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మ్యానిఫెస్టో ప్రజాదరణ చూరగొందని, మునుపటి లాగే సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు పార్లమెంటు, శాసనసభకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి ఎంపీగా పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించి మ్యానిఫెస్టో కరపత్రాలను అందచేశారు. సర్పంచ్ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, నాయకులు తిరుప్రకాష్‌రెడ్డి, బాబురెడ్డి, ద్వారకనాథరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మదార్, ప్రసాద్, రాము, అప్పా, విశ్వనాథ, అమర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి వైఎస్ జగన్‌తోనే

చిన్నమండెం : రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కేశాపురం రెడ్డివారిపల్లెకు చెందిన కరిమిరెడ్డి మల్లిఖార్జునరెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి తన అనుచరులతో కలిసి రమేష్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డిల సమక్షంలో వైఎస్ఆర్‌సీపీలో చేరారు. మల్లిఖార్జునరెడ్డితో పాటు 20 కుటుంబాలు వైఎస్ఆర్‌సీపీలో చేరాయి. వైఎస్ఆర్‌సీపీ నాయకుడు నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీలు రెడ్డప్ప, ఏజాస్ అలీఖాన్, సర్పంచులు సుధాకర్, నజీర్ అహమ్మద్, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

గాలివీడు..

గాలివీడు : మండల పరిధి నూలివీడు కస్పాలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మండల ఇన్‌చార్జ్ సుదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. నూలివీడు గ్రామంలోని పలుపల్లెలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిల కు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ ఉమాపతిరెడ్డి, ఎంపీటీసీ అమానుల్లా పాల్గొన్నారు.

పీలేరు..

పీలేరురూరల్ : ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో అభివృద్ధిని ఆకాంక్షిస్తూ వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని మాజీ సర్పంచ్ హుమయూన్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాతబస్టాండ్, ప్రకాశం రోడ్డు, ఎన్‌టీఆర్ నగర్ ప్రాంతాల్లో ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గడిబా షా, జావిద్, ఉబేదుల్లా, మల్లికార్జున, మణి తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెం..

చిన్నమండెం : మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో సర్పంచ్ లక్ష్మణరెడ్డి, ఎంపీటీసీ శ్యామ్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణలు వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా బుధవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లి గ్రామంలోని గరుగుపల్లి, పాతవట్టంవాండ్లపల్లి, ఆర్‌అండ్ కాలనీ, చెరువుముందర కురవపల్లెలో ప్రచారం నిర్వహించారు. వైసీపీ నాయకులు అంజన్‌కుమార్, వెంకీ, విశ్వనాథ్, భాస్కర్, చిన్నరెడ్డి, ఆనంద్, పెద్దరెడ్డప్పరెడ్డి, రామారావు, సంజీవ, వెంకటరమణ, చంద్ర, శ్రీరాములు, సుధాకర్ పాల్గొన్నారు.

కేవీపల్లె..

కేవీపల్లె : సంక్షేమ, అభివృద్ధి పథకాలు యదావిధిగా కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సాహిత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నూతనకాల్వ పంచాయతీ వివిధ గ్రామాల్లో ఈవీఎంలపై అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాగేశ్వర, చంద్ర, చిన్నబాబు, రెడ్డిశేఖర్, అస్లామ్, ఆంజి, భాస్కర, కిషోర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె..

సంబేపల్లె : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడం మనందరి ధ్యేయమని ఏపీ ట్రికా చైర్మన్ సురేంద్ర అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మోటకట్ల గ్రామ ఎస్టీ కాలనీలో ఆయన స్థానిక నాయకులు అమరనాథ్‌రెడ్డి, అశోక్‌రెడ్డిలతో కలిసి ప్రచారం నిర్వహించారు.



టీడీపీ కార్యకర్తలను వైఎస్ఆర్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి



నూలివీడు బైక్‌ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

సంక్షేమం, అభివృద్ధి చూసే చేరాం

రాయచోటి : రాష్ట్రంలో జగనన్న ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వైఎస్ఆర్‌సీపీలో చేరినట్లు పలువురు మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం రాత్రి రాయచోటి పట్టణంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. రాయచోటి పట్టణానికి చెందిన అహ్మద్, షేక్ మహమ్మద్, ఇబ్రహీం, జావీద్, ఆరీఫ్, ఆసిఫ్ తదితరులు వారి అనుచరవర్గం కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పివి మిథున్‌రెడ్డిల గెలుపునకు సమష్టి కృషి చేస్తామన్నారు.

సైదియా, సోనీరాజ్ థియేటర్ల యజమానులు: పట్టణంలోని సైదియా, సోనీరాజ్ థియేటర్ల యజమానులు నియాజ్, కలీంలు టీడీపీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీకాంత్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మదనపల్లె పరిశీలకులు హబీబుల్లాఖాన్, జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తబ్రేజ్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కొలిమి హరూన్‌బాషా, కౌన్సిలర్లు అల్తాఫ్, గౌస్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు రియాజుర్‌రెహమాన్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇందాదుల్లా, జీఎండీ ఇర్షాద్, జీఎండీ ఇర్ఫాన్, ఇర్ఫాన్, జావీద్, అమీర్ పాల్గొన్నారు.



మైనార్టీలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సొంత గూటికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు

కలికిరి : టీడీపీ నాయకుల ప్రోద్బలంతో బలవంతంగా టీడీపీలో చేరిన పార్లపట్లకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు 24 గంటల లోపే తిరిగి వైఎస్సార్‌సీపీ గూటికి చేరుకున్నారు. పారపట్ల గ్రామ పంచాయతీ కురవపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు శ్రీరాములు, తుపాకుల రెడ్డెప్ప, మొద్దు నారాయణ, నెంబరు పాలేటి ఈశ్వరయ్య, వకీలు గుర్రప్ప తదితరులను మంగళవారం స్థానిక టీడీపీ నాయకులు కురబల సమావేశం అని చెప్పి తీసుకెళ్లారు. తీరా కురబల సమావేశం కాకుండా నగిరిపల్లిలోని టీడీపీ నాయకుడు కిశోర్‌రెడ్డి ఇంటికి తీసుకెళ్లి టీడీపీ కండువాలు కప్పారు. దీంతో కంగుతిన్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు బుధవారం ఉదయం తిరిగి వాల్మీకిపురం మండలం గండబోయనపల్లికి చేరుకుని ఏపీఎండీపీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కుల సంఘం సమావేశం అని చెప్పి మభ్యపెట్టి టీడీపీ కండువాలు కప్పారని వాపోయారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్‌రెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, అమరనాథరెడ్డి, రమణారెడ్డి, మహేంద్రరెడ్డి, అవినాష్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, గంగురాజు, వాసుదేవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కార్యకర్తలు

పిల్లల్లో కళలను గుర్తించాలి

రాయచోటి టౌన్ : పిల్లలోని కళలను గుర్తించి ప్రోత్సహించాలని జనవిజ్ఞాన వేదిక సభ్యుడు వైసీ రెడ్డెప్ప రెడ్డి తెలిపారు. జనవిజ్ఞాన(జేవీవీ) ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహించి పిల్లలకు కళలు, డ్యాన్స్, చేతి రాత వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం, చేతి రాతపై ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చిత్రలేఖనం మాస్టర్ రాజశేఖర్, డాన్స్ మాస్టర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపికచేసిన పీహెచ్‌సీలలో ఉచిత స్కాన్ సౌకర్యం

రాయచోటి అర్బన్ : జిల్లాలో ఎంపిక చేసిన పీహెచ్‌సీలలో ఇకనుంచి ఉచిత స్కానింగ్ సౌకర్యంను అందుబాటులోకి తీసుకురానున్నట్లు అన్నమయ్య జిల్లా పీసీపీఎన్‌డీటీ (గర్భస్థ పిండ లింగనిర్ధారణ చట్టం) నోడల్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. బుధవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లాలో ఎంపిక చేసిన మొలకల చెరువు, కురబలకోట, పెద్దమండెం, పీటీఎం, నందలూరు, చిట్వేలు, రామాపురం, గాలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎంపికచేసిన పై పీహెచ్‌సీలలో గర్భిణులకు ఉచిత స్కాన్ సౌకర్యం కల్పించామన్నారు. ఆయా పీహెచ్‌సీల వైద్యులకు పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రోటోకాల్ ప్రమాణాల గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ చట్టం పరిధిలో ఆయా పీహెచ్‌సీలను రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిన ఆవశ్యకతను గురించి తెలియజేశారు. సమావేశంలో జిల్లా స్థాయి పీఎన్‌పీడీటీ చట్టం అమలు సభ్యులు వెంకటశివ, జీనత్‌బేగం, డిప్యూటీ డెమో దేవశిరోమణి, ఆయా పీహెచ్‌సీల వైద్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా పీసీపీఎన్‌డీటీ చట్టం నోడల్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ